## ఆదర్శప్రాయుడు

# అంబటి వెంకటయ్య

**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, స్వాతంత్ర సమరయోధుడు అంబటి వెంకటయ్యను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా శాలువా మరియు మెమొంటోతో సన్మానించడం జరిగినది. తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఏటుకూరి రవి, నాయకులు కంచర్ల తిరుపయ్య, మేడా వెంకటేశ్వర్లు తోటకూరి శ్రీనివాసరావు, జల్లా కామేశ్వరరావు, జల్లా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబటి వెంకటయ్య తను స్వాతంత్ర పోరాటంలో పాల్గొని దేశం కోసం పోరాడారని కొనియాడారు. తను చిన్ననాటి నుండే ఎదుటి వారికి సాయం చేయాలన్న తపనతో ఉండేవారని అన్నారు. టీడీపీ పార్టీలో నిబద్దత కలిగిన నాయకునిగా ఎందరో కార్యకర్తలకు, నాయకులకు అండగా నిలిచిన అంబటి వెంకటయ్య కుటుంబం ఆదర్శనీయమని అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం పరితపించే మంచి మనసున్న వెంకటయ్య నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని వారు ఆకాంక్షించారు. తమ స్వార్థం కోసం పూటకో పార్టీమారే వారున్న నేటి రోజుల్లో నిజాయితీగా నమ్మిన జెండా పక్షాన నిలబడిన వెంకటయ్య జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. రాజీకీయాల్లో ఇలాంటి విలువలు కలిగిన నాయకులను సమాజం గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయాలంటే విలువలతో కూడినవి అని చాటి చెప్పిన వెంకటయ్య జన్మ ధన్యమైందన్నారు. తన జీవితంలో ఎందరో టీడీపీ కార్యకర్తలకు తన ఇంటిలో ఆశ్రయమిచ్చి, అన్నంపెట్టి ఆదుకున్నారని కొనియాడారు.







